ఆదివాసీ దినోత్సవాన్ని సెలవుదినంగా ప్రకటించాలి

చంపాపేట, ఆగస్టు 8 : ఆదివాసి దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుల సంఘం రాష్ట్ర కమటీ కార్యదర్శి బదనాపురం రఘు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదివాసి తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9 –15 వరకు గిరిజన హక్కుల దినోత్సవాలు ప్రతి జిల్లా, ప్రతి మండల కేంద్రం, ప్రతి గ్రామంలో నిర్వహిచనున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసుల సంస్కృతిని గౌరవించి వారి భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్య సమితి 1994లో ఆగస్టు 9న ప్రపంచ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం నినదించాలని తీర్మాణం చేసినట్లు రఘు పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఎన్నడూ లేని విధంగా ఆదివాసి గిరిజన తెగలు సవాళ్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయని ఈ విధానాలను ఎండగట్టేందుకు ఆదివాసి గిరిజన తెగల ప్రజలంతా దేశవాప్త ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

నేదునూరులో ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను పరిశీలిస్తున్న రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్

ప్రభుత్వ స్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఉపాధ్యాయులతో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్

స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగస్వాములవ్వాలి

కందుకూరు, ఆగస్టు 8 : స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గురువారం నేదునూరులో జరుగుతున్న కార్యక్రమాన్ని ఆస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ మోడల్ స్కూల్ వంటగది, బాలికల వసతి గృహం, నీటి సరఫరాను తినిఖీ చేశారు. మగురు దొడ్లు, మాత్రశాలలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వంట శాల గార్డెన్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ నెల 9 వరకు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎంపీడీఓ సరిత, సీడీపీఓ శాంతిశ్రీ, ఏపీఓ గీత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఇందిరమ్మ, ఏపీఓ రవీందర్‌రెడ్డి,ప్రత్యేక అధికారి లావణ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, టీఏ రవి, ప్రిన్సిపాల్ శ్రీధర్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ, ఉపాధ్యాయులు,ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం

మలక్‌పేట : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం పెంపొందుతుందని మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శాలివాహనన గర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పిచ్చిమొక్కలు, చెత్త, చెదారాన్ని తొలగింపజేసి పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఎంసీ మురళి, శాలివాహన నగర్ పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ తరుణ్, ఏఎన్ఎంలు, నర్సులు, సిబ్బంది, ఎంటామాలజీ సూపర్‌వైజర్ గుండప్ప, పారిశుధ్య విభాగం సూపర్‌వైజర్ ముజీబ్, మధు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడడం బాధ్యత

ఆర్కేపురం : పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, చిత్ర లేఅవుట్ కాలనీ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్ అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆర్కేపురం డివిజన్ చిత్ర లేఅవుట్ కాలనీ పార్కులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో చీఫ్ హార్టికల్చర్ అధికారి డా.సునంద రాణి, సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్ సుజాత, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, మేనేజర్ సత్యనారాయణ, డీఈ నీలిమ, సాయికుమార్, కాలనీ వాసులు కృష్ణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వాణిశ్రీ, ప్రవీణ, లక్ష్మి, సునీత, స్వామిరావు, నాగేంద్రయ్య, జవహర్ పాల్గొన్నారు.

వెంకటరమణకాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ

ఆగమయ్యకాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ నర్సింహారెడ్డి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

బడంగ్‌పేట్, ఆగస్టు 8 : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై కాలనీలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి జ్వర సర్వే చేశారు. దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నారు. లార్వా అభివృద్ధి కాకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతంలో ఆయిల్ బాల్స్‌ను వేశారు. కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్, ఆర్వో చంద్రశేఖర్, రమేష్, డాక్టర్ బాలమణి, రాజేందర్ రెడ్డి ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై కాలనీలో ప్రచారం చేస్తు అవగాహన కల్పిస్తున్న అధికారులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బడంగ్‌పేట : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వైకుంఠ పురం కాలనీ, సాయి ప్రభు కాలనీ, శివనారాయణ పురం కాలనీలో అభివృద్ధి పనులకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శంకుస్థాపన చేసి, స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జాప్యం చేయకుండా త్వరితగతిన పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఈ బిక్‌నాయక్, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు

మన్సూరాబాద్ : నాలాలు, మ్యాన్‌హోళ్లలో పేరుకు పోయిన చెత్తచెదారాన్ని తొలగించి వర్షా కాలంలో కాలనీల్లో ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆగమయ్యకాలనీలో చేపట్టిన నాలా పూడికతీత పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఈఈ రమేశ్‌బాబు, మంజుల, సీతారాం, జవాన్ శ్రీనివాసరావు, కాలనీవాసులు వీణారెడ్డి, పండుగ కరుణాకర్, భాస్కర శ్రీరాములు, ఆనంద్ పాల్గొన్నారు.

వెంకటరమణకాలనీలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం

నాగోల్ డివిజన్ పరిధి వెంకటరమణకాలనీలో నిర్వహించిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల అరుణ పాల్గొన్నారు. నాలాలు, మ్యాన్‌హోళ్లలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షా కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజల పరిరక్షణ కోసం ప్రత్యేకమైన కార్యాచరణ రూపొందించామన్నారు. కార్యక్రమంలో డీసీ తిప్పర్తి యాదయ్య, ఈఈ రమేశ్‌బాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నాయకులు చింతల సురేందర్‌యాదవ్, కేశిరెడ్డి, పద్మారెడ్డి, నరేందర్‌రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

మౌలికసమస్యల పరిష్కారానికి కృషి

మీర్‌పేట కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఆగస్టు 8 : మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ అధ్యక్షతలో నిర్వహించారు. రూ.20 కోట్లతో వివిధ పనులు చేపట్టడానికి సమావేశం ఆమోదం తెలిపారు. ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో ఉన్న సమస్యలను గుర్తించి అత్యవసరమైన చోట సాధారణ నిధులు నుంచి కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. కార్పొరేటర్లు ఇచ్చిన సమస్యలపై అధికారులు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎన్ని నిధులు కేటాయించాలో పారదర్శకంగా చూడాలన్నారు. ఎజెండాలో చేర్చిన అంశాల వారీగా చర్చించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిపించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, అధికారులు, కార్పొరేటర్లు, కో – ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

శాలివాహననగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తరుణ్, వైద్య సిబ్బందికి మొక్కలు పంపిణీ చేస్తున్న మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి

చిత్ర లేఅవుట్ కాలనీలో మొక్క నాటుతున్న పెండ్యాల నగేశ్, హార్టికల్చర్, జీహెచ్ఎంసీ అధికారులు

బడంగ్‌పేట : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ పారిజాతనర్సింహారెడ్డి

ఆలయాల అభివృద్ధికి సహకారం

ఉప్పల ఫౌండేషన్ ద్వారా ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తున్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. గురువారం నాగోల్ డివిజన్ బండ్లగూడ పరిధి వినాయక్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయం భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి 50 సిమెంట్ బస్తాలు అందజేశారు. కార్యక్రమంలో బత్తుల బాలమ్మ, నరహరి, రఘు, నూనె శివశంకర్, రాఘవేంద్ర, బాబు, మధు, దమయంతి, రవి పాల్గొన్నారు.

- మన్సూరాబాద్

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

వనస్థలిపురం, ఆగస్టు 8 : బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శ్రీపురం కాలనీ ఫేజ్ – 2లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లను గురువారం రోడ్ల అభివృద్ధి కమిషన్ చైర్మన్ రాంరెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ప్రజలు కమ్యూనిటీ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తాం

డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు కృషిచేస్తామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. గురువారం సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీలో డ్రైనేజీల పూడికతీత పనులు చేపట్టారు. పోచమ్మగడ్డలో నాలా నిర్మాణ పనులను పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సమస్య ఉన్న చోట మరమ్మతులు చేపడుతున్నామన్నారు. నాలా పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ హేమునాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

- వనస్థలిపురం

మతిస్థిమితం సరిగాలేని బాలుడు అదృశ్యం

సైదాబాద్, ఆగస్టు 8 : మతిస్థిమితం సరిగా లేని బాలుడు అదృశ్యమైన ఘట న గురువారం సైదాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై శివాజీ కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, మంచాల మండల పరిధిలోని జపాల్‌కు చెందిన నోముల ప్రభాకర్ (ఆటోడ్రైవర్) భార్య సంతోష దంపతులు. వీరి కుమారుడు హరిప్రసాద్‌కు మతిస్థిమితం సరిగా లేదు. సోమవారం సరూర్‌నగర్ మండలం ఆఫీసులో ది వ్యాంగుల క్యాంపులో మెడికల్ కిట్ తీ సుకోవడానికి కుమారుడితో కలిసి వచ్చారు. సైదాబాద్ సింగరేణి కాలనీ లో బంధువుల ఇంటికి వచ్చి, మంగళవారం కుమారుడిని అక్కడే వదిలి గ్రామానికి వెళ్లారు. హరిప్రసాద్ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా సైకిల్ తీసుకొని వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం పలు ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఫలితం లేకపోవటంతో బుధవారం సాయంత్రం సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని ఎస్సై దర్యాప్తు జరుపుతున్నారు.

వైద్య శిబిరాలను సద్వియోగం చేసుకోవాలి

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ సెక్రటరీ కోట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఐఎస్ సదన్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. శిబిరాల్లో తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని, ఉచితంగా పరీక్షలతోపాటు, మందులు అందజేస్తున్నారని తెలిపారు. వైద్యులు, ఆశ వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

- సైదాబాద్

పోచమ్మ అమ్మవారి విగ్రహ పూజలు

చంపాపేట, ఆగస్టు 8 : కర్మన్‌ఘాట్‌లోని నూతన పోచమ్మ ఆలయంలో వేద బ్రాహ్మణోత్తములచే పోచమ్మ అమ్మవారి విగ్రహ పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు ముందు నిర్వహిస్తున్న పూజల్లో భాగంగా బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ గురూజీ పండితుల బృందం గురువారం ఆలయంలో మూల విరాట్‌కు శతవిధ మూలికలతో పూజలు చేశారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ వాసులు పాల్గొని అమ్మవారి విగ్రహ పూజలను తిలకించారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలి

నేదునూరులో తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న మహేశ్వరం డివిజన్ సీడీపీఓ శాంతిశ్రీ

కందుకూరు, ఆగస్టు 8 : పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని మహేశ్వరం డివిజన్ సీడీపీఓ శాంతిశ్రీ సూచించారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గురువారం నేదునూరులో ర్యాలీ నిర్వహించిన అనంతరం శ్రీమంతాలు జరిపించారు. ఆరు నెలల వరకు తల్లి పాలను మాత్రమే తాగించాలని, దాంతో తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీఓ సరిత, ప్రత్యేకాధికారి లావణ్య, పశువైద్యాధికారి రేవతి, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాజశేఖర్ శర్మ, సూపర్‌వేజర్ ఇందిర, అంగన్‌వాడీ టీచర్లు, యశోద, సుమతి, భారతమ్మ, సరస్వతి, గర్భిణులు, బాలింతలు, విద్యార్థులు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న సూపర్ వైజర్ నారాయణమ్మ

అమ్మ పాలను మించిన ఔషధం లేదు

బడంగ్‌పేట, ఆగస్టు 8 : బిడ్డకు అమ్మ పాలను మించిన ఔషధం లేదని సూపర్‌వైజర్ బి.నారాయణమ్మ అన్నారు. సరూర్‌నగర్ మండల పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో గురువారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు. సూపర్ వైజర్ మాట్లాడుతూ.. ముర్రుపాలు పట్టడం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి సురక్షితంగా ఉండటమే కాకుండా బెస్ట్ క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వర్షిణి, ఆశ అలివేలు, కమిటీ సభ్యులు మమత, నాగమణి, సూర్య ప్రకాశ్ రావు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

కమిటీల ఎన్నికలు

హయత్‌నగర్ : హుడాసాయి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులను ఎంపీ ఈటల రాజేందర్ సతీమణి జమున, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి గురువారం సన్మానించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా జి.రమణరెడ్డి, గౌరవాధ్యక్షుడిగా అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బి.వెంకట్ రెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, బి.జలేందర్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పి.తిరుమల్‌రెడ్డి, ట్రెజరర్‌గా ఎం.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా బి.రవీందర్‌రెడ్డి, పి.ఐలయ్య, పి.వెంకట రంగారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడిగా బి.నారాయణరెడ్డి, గౌరవాధ్యక్షుడిగా ఎస్.టి. వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా డి.సుధాకర్‌రెడ్డి, కె.సత్తిరెడ్డి, ఎస్.జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి.సతీశ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్ వేణుమాధవ్, సీహెచ్ విష్ణు, సి.సంతోష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.రామలింగారెడ్డి నియమితులయ్యారు.

బురదమయంగా మారిన రోడ్లు

అరుణోదయనగర్ కాలనీలో బురదమయంగా మారిన రోడ్డు

హయత్‌నగర్, ఆగస్టు 8 : పలు కాలనీల్లో వీధి రోడ్లన్నీ బురదమయంగా మారాయి. చిన్నపాటి వర్షానికి వీధుల్లో తవ్విన రోడ్లు బురద గుంటలను తలపిస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులు ఇండ్లల్లో నుంచి బయటికి వెళ్లలేని దుస్థితి దాపురించింది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం., సిబ్బంది అలసత్వం కారణంగా కాలనీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అరుణోదయనగర్ కాలనీ, వరద నగర్, ఓల్డ్ హయత్‌నగర్ వంటి పలు ప్రాంతాల్లో మున్సిపల్ అధికారు లు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ కోసం ఆయా వీధుల్లోని సీసీ రోడ్లు తవ్వి పూడ్చిపెట్టి వదిలేశారు. దాంతో ఇటీవల కురుస్తోన్న వర్షానికి రోడ్లపై బురదమయంగా మారి బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సిటీ మోడల్ స్కూల్ ఎదుట బురద గుంటను తలపిస్తున్న రోడ్డు

డీజీపీ ఆఫీస్‌ను ముట్టడిస్తాం

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఆగస్టు 8 (నమస్తే తెలంగాణ) : న్యాయవాదులపై జనగామ పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. తెలంగాణ న్యాయవాదుల ఫెడరేషన్ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కోర్టులో విధులు బహిష్కరించి జాతీయ రహదారిపై ధర్నా చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. తన క్లయింట్ కోసం పోలీస్‌స్టేషన్ వెళ్లిన న్యాయవాదులపై జనగామ సీఐ, ఎస్సై దాడికి పాల్పడడం అన్యాయమన్నారు. న్యాయవాద జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదులపై దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకునే విధంగా రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గులగారి కృష్ణ, రాధాకృష్ణ, కెరిత్, మీనాక్షి, కిరణ్‌కుమార్, ప్రవీణ్ గౌడ్, ఎం.నింగేశ్, జొన్నాడ రాకేశ్‌కుమార్, విజయ్ నాయక్, దీపికారెడ్డి,సుతారి స్వప్న, మానస, స్రవంతి, స్వాతి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. న్యాయవాదులపై అక్రమంగా కేసులు పెట్టి దాడికి పాల్పడ్డ జనగామ పోలీసులపై చర్యలు తీసుకోవాలని, లేదంటే తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదులందరితో డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సంఘం అధ్యక్ష కార్యదర్శులు పీఠం ప్రదీప్‌కుమార్,నర్సింగోజ్ నరేశ్‌కుమార్ హెచ్చరించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వైరల్ జ్వరాల నుంచి రక్షణ

మన్సూరాబాద్, ఆగస్టు 8 : వ్యక్తిగత పరిశుభ్రతతోనే వైరల్ జ్వరాల నుంచి రక్షణ పొందవచ్చునని కామినేని దవాఖాన వైద్యుడు డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర తెలిపారు. తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఎల్బీనగర్ కామినేని దవాఖానలోని ఇందిరా ఆడిటోరియంలో గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర మాట్లాడుతూ.. మూడు వారాలుగా వైరల్ జ్వరాలు ఎక్కువయ్యాయని.. కామినేని ఆస్పత్రికి వివిధ రకాల వైరాల జ్వరాలతో 300 మంది వైద్యం చేయించుకున్నారని తెలిపారు. చికెన్‌గున్యానా, డెంగీ, వైరల్ జ్వరమా అని తెలుసుకునేందుకు పరీక్షలు చేసుకోవాలని, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, బయటి ఆహారం తినవద్దని సూచించారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.124 of 2024
Between
NEESTHAM CHITS PVT LTD, BR. Mahabubnagar, ...Disputant
And
Shanku Raju Kumar and others ...Opponents
NOTICE
To
1) Shanku Raju Kumar S/o S. Sathyanarayana, aged 45 years, Occ: Sr. Asst. Govt. I.T.I. at Shandnagar, R/o H.No. 1-403, SR Enclave, Kharmanghat, Hyderabad.
2) Avula Rajitha W/o A. Uday Kumar, aged 42 years, Occ: Asst. Executive Engineer, O/c Dy. Executive Engineer, I & CADD, QC & I Division No.1, Hyderabad, R/o H.No.8-14-60, Plot No. 173, Hanumannagar, near TKR Engineering College, Saroornagar of Ranga Reddy Dist.
...Opponents
Claim for Recovery of Rs. 2,99,180/- (Rupees Two Lakhs ninety nine thousands one hundred eighty Only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 24-08-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415